www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక



ఘనంగా సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు 2

# తెలంగాణ జిల్లాలు

సోమవారం 24, ఫిబ్రవరి 2025 పేజీలు: 04

# అధైర్యపడొద్దు అండగా ఉంటా..

## బాధిత కుటుంబానికి పరామర్శ

## మంత్రి ధనసరి అనసూయ సీతక్క



ములుగు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-ఫిబ్రవరి 23:

**కార్యకర్తల కుటుంబాలను కంటికి** రెప్పల కాపాడుకుంటానని, ఎవరు అధైర్య పడద్దని అందరికీ అండగా ఉంటానని పంచాయతీరాజ్, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని కంతనపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్(29) ఇటీవల కిడ్నీ సమస్యతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడద్ద ని అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ.. త్వరలోనే కంతనపల్లి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ ప్రజలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. ప్రజలకు అనేక సౌకర్యాలు కల్పిస్తూ అభివృద్ధికి తో డ్పాటు అందిస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా, కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి జాడి రాంబాబు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుడ్ల దేవేందర్, జిల్లా మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్దకు కేంద్ర విపత్తు బృందం






అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి /ఆర్.భరత్)-ఫిబ్రవరి 23:

**నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం** శ్రీశైలం ఎడబగట్టు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కు ప్రత్యేక టీంలు రిస్క్ ఆపరేషన్ చేసేందుకు రానున్నట్లు సమాచారం. ఈ సంఘటన జరిగి సుమారు 32 గంటలు గడుస్తున్నప్పటికీ ఆపదలో ఉన్న ఇద్దరు ఇంజనీర్లతో పాటు ఆరు మంది కార్మికులను సుర క్షితంగా కాపాడేందుకు జరుగుతున్న ప్రయత్నాలు ఎక్కడ సఫలం కావడం లేదు. ఈ విషయం దేశవ్యాప్తంగా చర్చనీయాంశం కావడంతో ప్రధాని నరేంద్ర మోడీతో పాటు ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ తదితరులు రాష్ట్ర ముఖ్యమం త్రి సీఎం రేవంత్ రెడ్డితో ఫోను ద్వారా మాట్లాడుతున్నా రు. ఎస్ఎల్బీసీ సొరంగంలో జరిగిన ప్రమాదంపై ఆరా తీ స్తూ ఎప్పటికప్పుడు తెలుసు కుంటున్నారు. గత రెండు రోజుల నుంచి జరు గుతున్న ప్రయత్నాలు అన్ని కూడా ఏమాత్రం అడుగులు ముందుకు పడకపోవడంతో.. నూతన సాంకేతిక విధానాలను పాటిస్తూ రెస్క్యూ టీంలు మరింత ముందుకు వెళ్లేందుకు అనేక ప్రయత్నా లు రాష్ట్ర ప్రభుత్వం తరపున అధికార యంత్రాం గం చేపడుతుంది. ఈ పర్యవేక్షణ పరులను మం త్రులు ఉత్తం జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే చిక్కు డు వంశీకృష్ణ, కలెక్టర్ బాధావత్ సంతోష్, ఎస్పి రఘునాథ్ గైక్వాడ్ ఇతర మిగతా 2లో..









# ఘనంగా సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు

- గిరిజన ఆరాధ్య దైవం సేవలాల్ గొప్పతనం మరువలేనిది
- ఎమ్మెల్యే సతీమణి మాజీ జెడ్పిటిసి డాక్టర్ అనురాధ

అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి /ఆర్.భరత్)–ఫిబ్రవరి 23:

గిరిజన బిడ్డల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ గొప్పతనం మరువలేనిదని ఆయన గిరిజనుల అభివృద్ధి కోసం ఎన్నో త్యాగాలు పోరాటాలు చేసి గిరిజన అభ్యున్నతి కోసం వారి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడేందుకు నిరంతరం పోరాడిన గొప్ప మహానుభావుడని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి మాజీ అమ్రాబాద్ జెడ్పిటిసి డాక్టర్ అనురాధ అన్నారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆదేశించడంతో గిరిజనసేవా సంఘం, గిరిజన ఉద్యోగ సేవ సంఘం నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ అనురాధ మాట్లాడుతూ.. మొన్నటి శాసనసభ ఎన్నికల్లో గిరిజనలు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గెలుపుకు మీరు చూపిన చొరవ చాలా గొప్పదని కొనియాడారు. అచ్చంపేట పట్టణంలో గిరిజనులను నిత్యం సంతు సేవాలాల్ గుడి నిర్మాణం కోసం నా వంతు సహకారాన్ని అందిస్తానని ఎమ్మెల్యేతో గిరిజనులు సమాలోచన చేసి త్వరలోనే గుడికి స్థల ఏర్పాటుకు పనులు వేగవంతం చేసుకోవాలని అందుకు నా వంతు అన్ని సహాయ సహకారాలు ఉంటాయని వేదిక నుండి హామీ ఇచ్చారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని బంజారా సోదరులందరూ గిరిజన భవనము నుండి భారీ ఎత్తున వారి సాంప్రదాయాన్ని అచ్చంపేట పట్టణంలోని ప్రధాన రహదారి వెంబడి భారీ ఎత్తున ర్యాలీ తీయడం జరిగినది నంతరము ఎన్టీఆర్ స్టేడియం పక్కన ఏర్పాటు చేసిన సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా శ్రీ శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ మహా భోగ్ బండారో కార్యక్రమంలో సేవాలాల్ మహారాజ్ కు బంజారా బావ బావోజీలు అందరూ కలిసి మహా భోగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో గిరిజన సేవా సంఘం అధ్యక్షులు లచ్చు నాయక్, ప్రధాన కార్యదర్శి దగ్గు నాయక్, గిరిజన ఉద్యోగ సేవా సంఘం అధ్యక్షులు శంకర్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, ఉమామహేశ్వర దేవస్థాన చైర్మన్ మహిపాల్ రెడ్డి, ఎక్స్ ఎంపీపీ రామనాథం, మాజీ జెడ్పిటిసిలు మంత్రియు నాయక్ రాంబాబు, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు బిచ్య నాయక్, మద్దిమడుగు దేవస్థానం చైర్మన్ రాములు నాయక్, బిజెపి రాష్ట్ర నాయకులు ధర్మానాయక్ మన్య నాయక్, గిరిజన సేవా సంఘం మాజీ అధ్యక్షులు గోపాల్ నాయక్, వివిధ సంఘాల నాయకులు ఉద్యోగస్తులు విద్యార్థులు ప్రజాప్రతినిధులు బంజారా నాయకులు పాల్గొనడం జరిగినది.



# ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్దకు కేంద్ర విపత్తు బృందం

(మొదటిపేజీ తరువాయి..)

ఆర్మీ ఉన్నతాధికారులు సైతం ఎస్ఎల్బీసీ వద్ద ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ రిస్క్యూ ఆపరేషన్ చర్యలు మరింత వేగంగా చేపట్టేలా కృషి చేస్తున్నారు.

**మూడు హెలికాప్టర్‌లో ఆర్మీ,డిఫెన్స్ టీం రాక..**

ఎస్ఎల్‌బీసీ సొరంగం వద్దకు జాతీయ విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనే నిష్ణాతులైన నిపుణుల బృందం రానున్నారు. ప్రత్యేకంగా మూడు హెలికాప్టర్‌లో ఆర్మీ, డిఫెన్స్ టీంలు బృందాలు రానున్నాయి. అందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్ని రకాల చర్యలకు శ్రీకారం చుట్టింది. ఈ బృందాల ద్వారా టన్నెల్ చేరుకున్న ప్రత్యేక టీమ్‌లు చేరుకొని 8 మంది కార్మికులను రక్షించేందుకు ప్రత్యేక టీం రానున్నట్లు సమాచారం.

**ఆధునిక టెక్నాలజీతో రంగంలోకి దిగిన ప్రత్యేక బృందాలు**

సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మందిని రక్షించే ప్రయత్నంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న వివిధ ప్రయత్నాలు విపత్తు బృందాలు తీసుకున్న నిర్ణయాలు సానుకూల పరిణామాలు కనిపించలేదు. నూతన సాంకేతిక విధానాలను మరింత సమర్థవంతంగా అనుభవం ఉన్న నిపుణులతో అత్యధిక టెక్నాలజీతో ప్రత్యేక రెస్క్యూ బృందాలు ఆపరేషన్ చేసేలా ప్రయత్నాలు వేగినపరిచారు. అందుకు సంబంధించి మంత్రులు ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ టన్నెల్‌లో చిక్కుకున్న వారిని బయటికి తెచ్చేందుకు మంత్రులు అధికారుల ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయి.



**కన్వీర్ బెల్ట్ పనిచేయకపోవడంతో..?**

సొరంగంలో పేరుకుపోయిన మట్టి నీటిని తొలగించేందుకు ఎన్టీఆర్ బృందాలతో పాటు రెస్క్యూటివ్, ఇంజనీరింగ్ వ్యవస్థ ఏర్పాటుచేసిన కన్వేర్ బెల్ట్ పనిచేయడం లేదు. ఈ టెక్నికల్ పనులకు స్వస్తిపలికి మానువల్‌గా మట్టిని తోడే అవకాశాలపై ప్రభుత్వ యంత్రాంగం ఆలోచన చేస్తున్నది. సరిగ్గా ప్రమాదం జరిగినచోట నుంచి తవ్వాలంటే 400 మీటర్ల ఎత్తులో ఉన్నట్లు అధిక అధికారులు అంచనా వేశారు.

**సొరంగంలోకి ట్రైన్‌లో వెళ్లిన మంత్రులు..**

ఎస్ఎల్బీసీ సొరంగంలోకి ఆదివారం రెస్క్యూ టీంతో కలసి ట్రైన్‌లో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, హైడ్రా కమిషనర్ రంగనాథన్, జిల్లా అధికారులు ఇతర ఇంజనీర్లు తదితరులున్నారు. ఈ రెస్క్యూ ఆపరేషన్‌లో తప్పక వారిని కాపాడుతామని మంత్రి జూపల్లి ధీమా వ్యక్తం చేశారు. మంత్రుల వెంట ఇండియా సిబ్బంది, ఇంజనీర్లు, ఆర్మీ జవాన్ల పాల్గొన్నారు. వారు ప్రమాద ఘటన స్థలానికి చేరుకోవడానికి గంటపైగా పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. సిబ్బంది సహాయక చర్యలకు అవసరమైన సామాగ్రిని తీసుకువెళ్లిన.. తిరిగి వారు బయటకి రావడానికి సుమారు మూడు గంటలు పట్టే అవకాశం ఉన్నది. మంత్రులు, రెస్క్యూటివ్ ఉన్నతాధికారులు తిరిగి వచ్చాక పూర్తిస్థాయి సమాచారం తెలిసే అవకాశం.

# డబుల్ బెడ్రూం కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ కు కాలనీవాసుల విజ్ఞప్తి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



డబుల్ బెడ్రూం కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ కు కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో సురేంద్రబాబు అధ్యక్షతన కాలనీవాసుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పీర్లగుట్ట, పెద్దగూడెం, రాజపేట, అప్పాయిపల్లి డబుల్ బెడ్రూం కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి లబ్ధిదారులకు అప్పగించిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కాలనీలో నెలకొన్న మౌలిక సదుపాయాలు కల్పించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో రోడ్లు, వీధిలైట్లు, మంచినీరు తదితర సమస్యలతో ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. జిల్లా కలెక్టర్ డబుల్ బెడ్రూం కాలనీలో నిజమైనా లబ్ధిదారులు నివాసం ఉండడం లేదని, అద్దెకు ఇచ్చారని, డబుల్ బెడ్రూంలు అమ్ముకున్నారని, అటువంటి వారిపై విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని చెప్పడం బాధాకరమన్నారు. డబుల్ బెడ్రూం కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తే ప్రజలు వచ్చి నివాసం ఉంటారని, ఎటువంటి సౌకర్యాలు కల్పించని ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు తిరిగి ఎలా తీసుకుంటారని వారు ప్రశ్నించారు. చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో 11వ బ్లాక్ వరకే మిషన్ భగీరథ నీళ్లు వస్తాయని, మిగతా బ్లాక్ లకు నీటి సరఫరా లేదని, ఉన్న మూడు బోర్లలో నీరు తగ్గిందని, దీంతో ప్రజలు గొడవలు పడుతున్నారని వారన్నారు. సిసి రోడ్లు మంజూరైన ఇప్పటివరకు పని ప్రారంభించలేదని, చాలా సమస్యలు ఈ కాలనీలో ఉన్నాయని వారు గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి అప్పాయిపల్లి, పీర్లగుట్ట, పెద్దగూడెం, రాజపేట, చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో మౌలిక వసతులు కల్పించి ప్రజలు డబుల్ బెడ్రూం ఇండ్లలో నివాసం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండ్ల రాజు, గోపాలకృష్ణ, జర్నలిస్ట్ నిరంజన్, వినోద్, తిరుపతయ్య, పెద్ద ఖాజా, సిద్దయ్య, సుధాకర్ రెడ్డి, మోహన్, మైను, శ్రీనివాసులు, సలీం, వెంకటేష్, రాధా, ఆబిద్, శ్రీనివాసులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలానికి టిఎస్ఆర్టిసి ప్రత్యేక బస్సులు

**-డిపో మేనేజర్ వేణుగోపాల్**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



మహాశివరాత్రిని పురస్కరించుకొని శ్రీశైలం వెళ్లే భక్తులకు నేటి నుంచి టిఎస్ఆర్టిసి వనపర్తి డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం ఆరు గంటలకు వనపర్తి బస్టాండ్ నుంచి బస్సు బయలుదేరుతుందని అన్నారు. సోమవారం (నేడు) 5 బస్సులు, మంగళవారం 6, బుధవారం20, గురువారం 10, శుక్రవారం 2 బస్సుల చొప్పున శ్రీశైలానికి నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. శివ భక్తులు, సాధారణ భక్తులు టిఎస్ఆర్టిసి లో సురక్షిత ప్రయాణం చేసి ఆర్టీసీ సంస్థను లాభాల బాటలో నడపాలని ఆకాంక్షించారు.

## ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్ష

**-పరీక్షా కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:




గురుకుల పాఠశాలల్లో ఆరవ తరగతి ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతిలో ప్రవేశం పొందేందుకు ఐదవ తరగతి విద్యార్థులకు ఆదివారం నిర్వహించిన పరీక్షకు 5047 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 4094 మంది విద్యార్థులు హాజరయ్యారు. 143 మంది గైర్హాజరు కావడంతో 97.17 శాతం విద్యార్థులు పరీక్షలు రాసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో తొమ్మిది పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మర్రికుంట లోని గిరిజన గురుకుల పాఠశాల, నాగవరం తండా వద్ద ఉన్న జూనియర్ కళాశాల సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

పెద్ద వంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఫిబ్రవరి 23



మండలంలోని ఉప్పరగూడెం గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ దుంపల సమ్మయ్య జమున దంపతుల ద్వితీయ కుమారుడు వివాహం మురికిరాల క్రాస్ వద్ద ఓ గార్డెన్ లో జరిగింది. ఆదివారం ఆ వివాహ వేడుకకు మాజీ మంత్రి దయాకర రావు హాజరై నూతన వధువు వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య రాజ్ మాన్సింగ్ తండా మాజీ సర్పంచి గుగులోతు పటేల్ నాయక్. నాయకులు శ్రీరామ్ సుధీర్ శ్రీరామ్ రాము మేకల శీను సర్పదిన్ పాల్గొన్నారు

## చిలకటోనిపల్లిలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**

మండల పరిధిలోని చిలకటోని పల్లి గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించినట్లు త్రైత సిద్ధాంతం-మా బోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక కొత్తకోట మండల అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 26న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివరాత్రి పండుగ విశిష్టతను భక్తులు, ప్రజలకు తెలిపేందుకు విస్తృత ప్రచారం చేపట్టినట్లు ఆయన తెలిపారు. శివలింగం పైన ఉన్న మూడు విభూతి రేఖలు జీవాత్మ, ఆత్మ, పరమాత్మలకు గుర్తు అని ఆత్మను ఆరాధిస్తే జీవుడు మోక్షం పొందుతాడని మధ్యలో ఉండే విభూతి రేఖకు ఎర్రని బొట్టు పెడతారని తెలిపారు.



శివరాత్రి జాగరణ అంటే మాయ పట్ల జాగృతి కలిగి జ్ఞానం పొంది ఇతరులకు దైవ జ్ఞానం తెలియజేసేందుకు ఉపకరిస్తుందన్నారు. కార్యక్రమంలో మాసన్న, వేణుగోపాల్, బాలకృష్ణ, శివ, తిరుమలేష్, ముజాఫర్ ఖాన్, శైలజ, జ్యోతి, శంకరమ్మ, ప్రమీల, మంజుల, లయ పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు కరాటే అవసరం

**పులిమామిడి రాజు**

**ఇంటర్నేషనల్ కరాటే పోటీ కార్యకమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు**

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( సంగారెడ్డి) ఫిబ్రవరి : 23




సంగారెడ్డి పట్టణంలోని బాదర్ గార్డెన్స్ లో ఎస్ బి. ఆర్. కప్ 2%అం% ఓపెన్ నేషనల్ కుంగ్ ఫు %ఉ% కరాటే ఛాంపియన్ షిప్ 2025 పోటీలను ఆదివారం రోజు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముఖ్య అతిథిగా హాజరై కరాటే లో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ %దీ= జఖా 2అం% ఛాంపియన్ షిప్ కార్యక్రమాన్ని సంగారెడ్డి పట్టణంలో నిర్వహించినదులకు గాను నాకు చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు. వివిధ మారుమూల గ్రామాల నుండి మరియు పట్టణాల నుండి, ఇతర రాష్ట్రాల నుండి విచ్చేసిన విద్యార్థిని, విద్యార్థులు కనబర్చిన ప్రతిభను చూసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ నేటి కాలంలో పురుషులతో సమానంగా మహిళలు కూడా వారి ఆత్మరక్షణ కొరకు కరాటే నేర్చుకోవాలని, వారికి ఈ శిక్షణ ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. ఇంత చక్కటి విద్యను అందిస్తున్నటువంటి మాస్టర్ల%శీ%దరిని సభాముఖంగా అభినందించారు. ఈ కార్యక్రమం అలిమాస్టర్, శంకర్ మాస్టర్, ఎన్. పోచయ్య మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పోచయ్య మాస్టర్ మాట్లాడుతూ మేము కరాటే టోర్నమెంట్లు నిర్వహించినప్పుడల్లా పులిమామిడి రాజు గారి సహాయ సహకారాలు మాకు అందుతున్నాయని, రాజు అనే పేరుకు రారాజుగా వారి సేవలను మాకే కాకుండా నియోజకవర్గ ప్రజలకు అందిస్తున్నారని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. తదుపరి ఇంటర్ నేషనల్ కరాటే కార్యక్రమానికి తన వంతు సహాయాన్ని అందించినటువంటి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజును శాలువాతో ఘనంగా సన్మానించి, చిరు జ్ఞాపికను అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో మాస్టర్లు సాజీద్, చందర్, కన్నా గౌడ్, మల్లేష్, సాయి కన్నన్, అశోక్, మల్లేష్ ముదిరాజ్, పిట్టల రమేష్, బగిలి విష్ణు, తాలెల్లు రాము, సోమ శంకర్ మరియు పి. ఎం. ఆర్. యువసేన నాయకులు పాల్గొన్నారు

## పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( సదాశివపేట్) ఫిబ్రవరి 23



సదాశివపేట పట్టణంలో ఆదివారం జరిగిన వివాహ వేడుకకు మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టభద్రుల టీచర్ల ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి అంజి రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. పట్టభద్రులు విలువైన ఓటును వృధా చేయకుండా అభివృద్ధిని సాధించే వారికి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మురళి యాదవ్ నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గుత్తి శ్రీనివాస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, కొప్పూరు సంగమేశ్వర్ మెదక్ పార్లమెంట్ కన్వీనర్, ఓదెల మాణిక్ రావు జిల్లా జనరల్ సెక్రెటరీ, శ్రీశైలం యాదవ్ ఓబీసీ మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ, పోల వెంకటేశం జిల్లా కార్యవర్గ సభ్యులు, శ్రీకాంత్ రాజ్ బిజెపి జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకకు పట్టం కట్టాలి

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 23



ఉపాధ్యాయ సమస్యలపై మండలిలో ప్రశ్నించే గొంతుకకు పట్టం కట్టాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి అన్నారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి కి మద్దతుగా ఆదివారం డివిజన్ కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించేలా మండలిలో ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తానని తెలిపారు. తాను గెలిస్తే ఉపాధ్యాయులు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల వాణిని కౌన్సిల్‌లో బలంగా వినిపించగలనని, పోరాడగలనని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ఓట్లతో ఎమ్మెల్సీగా గెలిచిన అభ్యర్థులు ఉపాధ్యాయుల సంక్షేమాన్ని విస్మరించారని తెలిపారు. సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేందుకు, నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు కి కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయులు రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలని తెలిపారు. గత నాలుగు దశాబ్దాలుగా ఉపాధ్యాయ ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనానని, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం తన అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపారని గుర్తు చేశారు. పాధ్యాయ సేవకుడిగా తనను గుర్తించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, నాయకులు వంగాల వెంకట్ రెడ్డి, పాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 23

రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి పి ఏ సి ఎస్ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ హరి ప్రసాద్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పీఏసీఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాద్ జన్మదినం సందర్భంగా విశ్రాంతిభవనంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. పలు గ్రామాలకు చెందిన యువకులు రక్తదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ మాట్లాడుతూ.. రక్తదానం మహాదానమని, ఆపద సమయాల్లో ప్రాణాలు కాపాడేందుకు రక్తం అవసరం అవుతుందన్నారు. యువత, స్వచ్ఛంద సంస్థలు చేసే సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత అందించాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేసే వారికి సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు. యువత సేవా కార్యక్రమాలను రూపొందించుకొని ముందుకు సాగడం అభినందనీయమన్నారు.రాజకీయాలు ప్రజల బాగు కోసమేనని, ప్రజలను అభివృద్ధికి తీసుకురావడమే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, కాకిరాల అభిమానులు, పలు గ్రామాల నాయకులు తదితరులు, పాల్గొన్నారు.

# బీజేపీ కార్పొరేట్, మతోన్మాద విధానాలను ప్రజలు తిప్పికొట్టాలి



## ప్రజాపందా తొర్రూరు డివిజన్ కార్యదర్శి వీరన్న

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఫిబ్రవరి 23

దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న బీజేపీ కార్పొరేట్, మతోన్మాద విధానాలను ప్రజలు తిప్పికొట్టాలని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ప్రజాపందా తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని, ఆల్ ఇండియా సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ బీజేపీ ఫాసిస్టు, కార్పొరేట్ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, ఫెడరలిజం పరిరక్షణ కోసం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆల్ ఇండియా కమిటీ ఈనెల 28 ఢిల్లీలో సదస్సు నిర్వహిస్తుందన్నారు. ఈ సదస్సును జయప్రదం చేయడం కోసం దేశ నలుమూలల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ "సబ్కా సాత్, సబ్కా వికాస్" అని ప్రగల్భాలు పలికి 10 సంవత్సరాల తర్వాత అది "కార్పోరేట్ కా సాత్, కార్పోరేట్ కా వికాస్"గా మారిపోయిందని విమర్శించారు. ఈ 10 సంవత్సరాలలో జనవరి 31న విడుదల చేసిన ఆర్థిక సర్వే ప్రకారం "కంపెనీల లాభాలు 15 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. అయి తే నిజ వేతనాల్లో పెంపులేదని పేర్కొన్నారని తెలి పారు. కాని కార్పోరేట్ లాభాలు 22 శాతం పెరిగాయి. ఉపాధి 1.5 శాతం మాత్రమే పెరిగింది అన్నారు. 4000 కంపెనీల ఆదాయం 6 శాతం పెరిగింది. అంటే మోదీ అభివృద్ధి కేవలం సం పన్నులకే అని స్పష్టమవుతుందని పేర్కొన్నారు. ధనిక - పేద ప్రజల మధ్య అసమానతలు మరి ంత పెరిగిపోయాయని, ప్రజల జీవన ప్రమాణాలు గతంలో ఎన్నడూ లేని విధం గా క్షీణించా యన్నారు.నిత్యావసరాల ధరలు పెరిగిపోయాయన, కనీస మద్దతు ధర లేక దేశంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# సత్య సాయి సేవ సంస్థ ఆధ్వర్యంలో గిరిజన తండాల్లో మెడికల్ క్యాంపు

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్



నాగర్ కర్నూల్ జిల్లా పదర మండలంలోని జ్యోతి నాయక తండా గ్రామపంచాయతీలో ఆదివారం రోజున శ్రీ సత్య సాయి సేవా సంస్థ ఆదివారంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగినది శ్రీ సత్య సాయి సేవా సంస్థ చెన్నారం ట్రస్టు భక్తులు గ్రామంలో గ్రామ పెద్దలు రాజకీయ నాయకులు యువకులు అందరితో కలిసి గ్రామంలో ఉన్న ప్రజలకు వారి ఆరోగ్యము పైన అవగాహన వారికి బీపీ షుగర్ పరీక్షలు చేయించుకుని వారి రోగాన్ని బట్టి మందులు పంపిణీ చేయడం జరిగిందని అదేవిధంగా గతంలో కూడా ఇలాంటి కార్యక్రమం ఈ సంవత్స వారు నిర్వహించాలని అదేవిధంగా ఈ గ్రామంలో మరి అనేక సేవా కార్యక్రమాలు చేయడానికి ముందు వస్తామని తెలియజేయడం జరిగినది. అందులో భాగంగా జ్యోతి నాయక్ తండ గ్రామంలో సాయిరాం నామాస్పరణాలు చేసుకుంటూ భజనలు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థ సభ్యులు అదేవిధంగా గ్రామ నాయకులు నిరంజన్, మాజీ డిప్యూటీ సర్పంచ్ సాయి రాథోడ్ గుండె నాయక్, గ్రామ పెద్దలు అదేవిధంగా గ్రామంలో ఉన్న పెద్దభానియా ఇంట్లో పూజ కూడా చేయడం జరిగినది.